సాక్షి 24|7

గుంటూరు

సోమవారం 1-1-2018



ఉపాధి రంగాల్లో శిక్షణకే స్వర్ణభారతి ట్రస్ట్



ఉంగుటూరు/ ఇంద్రకీలాద్రి: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వటానికి స్వర్ణ భారత్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు చెప్పారు. ఆదివారం విజయవాడ చాప్టర్‌లో వైఎస్ నాయుడు, ఈఎన్‌టీ సర్జన్ గుంటూరు వారి వైద్య బృందం ఆధ్వర్యంలో చెవుడు, మూగ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ పత్రికలు, ప్రజలు సానుకూల దృకథంతో ఉండాలని సూచించారు. కష్టించే తత్వం ప్రతి ఒక్కరిలో పెరగాలని తెలిపారు. రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు నిర్వహించేందుకు పలు మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. అనంతరం అగ్రీ క్లినిక్స్,అగ్రీ బిజినెస్ సెంటర్ల శిక్షణ కార్యక్రమం ప్రాంభించారు. రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాసు, ఎంపీ కె.నారాయణరావు, విజయవాడ ఛాప్టర్ అధ్యక్షులు ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

కస్టమర్ల ఇంట పండుగ కళకళలు

- సాక్షి పండుగ సంబరాల్లో రోజుకో లక్షాధికారి
- ఏడో రోజు విజేత ప్రవీణ్‌కుమార్– విజయ్ డిజిటల్స్ కస్టమర్

ఎస్‌వీఎన్‌కాలని (గుంటూరు) : గుంటూరులో సాక్షి పండుగ సంబరాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. రూ.లక్ష బహుమతితో రోజుకొకరి ఇంట పండుగ వెలుగులు విరజిమ్ముతున్నాయి.

ఆదివారం సాక్షి పండుగ సంబరాలు ఏడో రోజు లక్కీడ్రా విజేతలను ప్రకటించారు.

నగరంలోని విజేత సూపర్‌మార్కెట్‌లో ఈ డ్రా కొనసాగింది. ఆరో రోజు డ్రా విజేత చల్లా శ్రీనివాసరావు ఏడోరోజు డ్రా విజేతను ఎంపిక చేశారు. ఇందులో విజయ్ డిజిటల్స్ కస్టమర్ కె.ప్రవీణ్‌కుమార్‌ను బంపర్ బహుమతి రూ.లక్ష వరించింది. విజేత సూపర్‌మార్కెట్ మేనేజర్ బి.సాయిపవన్ కుమార్, పలువురు విజేతలు సూపర్‌మార్కెట్ కస్టమర్‌లు డ్రాలను తీసి ఐదుగురు కన్సొలేషన్ బహుమతుల విజేతలను ఎంపికచేశారు. కార్యక్రమంలో సాక్షి యాడ్స్ డీజీఎం రంగనాథ్, రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు. డ్రా ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడం పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తంచేశారు.



ఏడో రోజు డ్రా తీస్తున్న ఆరో రోజు విజేత చల్లా శ్రీనివాసరావు

రోజు లక్కీడ్రా విజేత చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లోని ప్రజలకు సాక్షి పండుగ వరాలు నూతనోత్తేజాన్నిస్తున్నాయన్నారు. ఈనెల 24న ప్రారంభమైన సాక్షి పండుగ సంబరాలు జనవరి 7వ తేదీవరకు కొనసాగుతాయని సాక్షి యాడ్స్ డీజీఎం రంగనాథ్ తెలిపారు. పండుగ సంబరాలకు టీవీ పార్టనర్‌గా సాక్షి టీవీ, రేడియో పార్టనర్‌గా రెడ్‌ఎఫ్‌ఎం వ్యవహరిస్తున్నారు.

విశేష ప్రజాదరణ

గుంటూరులో మొదటిసారిగా చేపట్టిన సాక్షి పండుగ సంబరాలు విశేష ప్రజాధరణ పొందుతున్నాయి. కస్టమర్‌లనుంచి విశేష ఆదరణ లభించడంపై విజేత సూపర్‌మార్కెట్ మేనేజర్ సాయిపవన్‌కుమార్ సంతోషం వ్యక్తంచేశారు. ఊహించనిరీతిలో కస్టమర్‌లను బహుమతులు వరించడం మంచి పరిణామమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న

డ్రా విజేతలు వీరే..

ఏడో రోజు నిర్వహించిన డ్రాలో విజయ్ డిజిటల్స్ కస్టమర్ కె.ప్రవీణ్‌కుమార్ బంపర్ బహుమతిగా రూ.లక్షను సొంతంచేసుకున్నారు. మొదటి కన్సొలేషన్ బహుమతిని ఎం.రావిూరెడ్డి(విజేత సూపర్‌మార్కెట్), రెండో కన్సొలేషన్ బి.పాపారావు (విజేత సూపర్‌మార్కెట్), మూడో కన్సొలేషన్ బి.సంధ్య (విజేత సూపర్‌మార్కెట్) నాలుగో కన్సొలేషన్ పి.ఝాన్సీ (విజేత సూపర్ మార్కెట్), ఐదో కన్సొలేషన్ ఎన్. పాల్‌ప్రసాద్(విజయ్ డిజిటల్స్) గెలుపొందారు.

స్పాన్సర్లు వీరే..

సాక్షి పండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తోంది. స్పాన్సర్‌గా విజేత సూపర్‌మార్కెట్, పవర్డ్ బై గా ఆప్షన్ మొబైల్స్, కో–స్పాన్సర్‌గా సరిపూడి సుజుకి, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, ఠాగూర్ మోడరన్ రైస్‌మిల్ వ్యవహరిస్తున్నాయి. గిఫ్ట్ స్పాన్సర్‌గా ట్రిప్లెక్స్ సోప్స్, స్మార్ట్‌లైఫ్, సెల్‌కాన్ మొబైల్స్, వైట్ హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంటనూనెలు, బాలాజి స్వీట్స్ వ్యవహరిస్తున్నాయి.

ఆనందంగా ఉంది...



మాది సత్తెనపల్లి నివాసం, గుంటూరు నగరంలోని లతా ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాను. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో వారంలో ఒక్కరోజైనా విజేత సూపర్‌మార్కెట్‌లో షాపింగ్‌చేసి వెళ్తుంటాను. 29న షాపింగ్‌చేసి సాక్షి పండుగ సంబరాలు కూపన్‌ను పూర్తిచేశాను. డ్రాలో నాకు రూ.లక్ష నగదు బహుమతి వరించడం ఆనందంగాఉంది. డ్రా ఎంతో పారదర్శంగా నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

చల్లా శ్రీనివాసరావు– ఆరో రోజు లక్కీడ్రా విజేత

కస్టమర్ల నుంచి విశేష ఆదరణ ...



గుంటూరులో ప్రవేశపెట్టిన సాక్షి పండుగ సంబరాల్లో తామూ భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. సాక్షి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండుగ సంబరాలకు కస్టమర్‌లు నుంచి విశేష స్పందన వస్తోంది. విజేత సూపర్‌మార్కెట్‌లో రూ.500 పైబడి కొనుగోలుచేస్తున్న కస్టమర్‌లందరికీ సాక్షి పండుగ సంబరాలు కూపన్‌లను అందిస్తున్నాం. కస్టమర్‌లు వారి వారి నమ్మకానికి తగ్గట్లుగా బహుమతులు గెలుచుకోవడంతో కొనుగోలుదారులనుంచి విశేష ఆదరణ లభిస్తోందని విశ్వసిస్తున్నాం. ఈ కార్యక్రమం కస్టమర్‌లలో ఆసక్తిని పెంచడంతోపాటు సేల్స్ పెరిగింది.

బి.సాయిపవన్‌కుమార్, మేనేజర్ విజేత సూపర్‌మార్కెట్

వైఎస్సార్ సీపీలోకి 100 మంది చేరిక

దుర్గి: దుర్గికి చెందిన 100 మంది టీడీపీ కార్యకర్తలు ఆదివారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎసార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వెంకట్రావిూరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.చాట్ల వెంకయ్య, దీనయ్య ఆధ్వర్యంలో గోపుగారి ప్రసాదు, బొజ్జం జేమ్స్, బి.ఏసుపాదం, చాట్ల మోహన్‌రావు, దాసరి బాలు, కందుకూరి అక్కులు, దాసరి డేవిడ్, రాయపాటి సునీల్‌తో పాటు 100 మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలంటే జగన్ సీఎం కావాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు వెలిదండి గోపాలు, వున్నం పెద్దబ్బాయి, యకటీల బుచ్చిబాబు, కర్నాటి సుబ్బారావు, కపల్వాయి వెంకటప్పయ్య, శ్రీను, సూర్య నారాయణ, జంగాకొండలు, కొత్త వెంకటేశ్వర్లు, మొగిలి బాల శ్రీను, మారాసు శ్రీను, వీరారెడ్డి,ఆర్కే పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

సాక్షి

24|7 గుంటూరు

సోమవారం 1-1-2018

ప్రకృతి సేద్యానికి కేరాఫ్ ఏపీ



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, పక్కన మంత్రులు ఆనంద్‌బాబు, సోమిరెడ్డి, కోడెల తదితరులు

- శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- ప్రకృతి సేద్య నిపుణుడు సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో శిక్షణ

మెయిన్‌లో



బైబై 2017

వెల్‌కమ్.. 2018

జోష్

మనసును పిండేసే చేదు అనుభవాలు..

హృదయంలో దాచుకునే మధుర జ్ఞాపకాలు..

మరచిపోలేని తీపి గురుతులు..

స్మృతి పథంలో ఊగిసలాడుతున్న ఆత్మీయ వీచికలు..

గతానుభవంలో ముసురుకున్న ప్రణయ గీతికలను నెమరు వేసుకుంటుండగా.. చిన్న ముల్లు, పెద్దముల్లు రెండూ పన్నెండు మీదకి చేరాయి. క్యాలెండర్ పేజీ మారింది. ఒక్కసారిగా హ్యా..పీ... న్యూ..ఇ..య..ర్..!!! అనే శబ్దం మిన్నంటింది. ఆకాశంలో మెరుపులు.. తారాజువ్వల తళుకులు.. నీలి మబ్బుల మెరుపులు.. భువిపై యువత కేరింతలు.. అంబరాన్నంటే సంబరాలు.. ఇలా కాలం మరో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించింది. కేక్ కటింగ్‌లు, డీజే స్టెప్పులతో చిన్నాపెద్దల్లో ఉరకలెత్తిన ఉత్సాహం 'న్యూ ఇయర్'కి స్వాగతం పలికింది.

18లో

మృత్యు 'మలుపు'



మూలమలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయని నిర్లక్ష్యం.. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనేందుకు కారణభూతమైంది. ముగ్గురు అభాగ్యుల ప్రాణాలను బలిగొనేలా చేసింది. మరో ఏడుగురు తీవ్రగాయాల పాలు కావడానికి కారణమైంది. తమ వారు క్షేమంగా ఇంటికి తిరిగివస్తారనుకున్న కుటుంబ సభ్యుల గుండెల్లో కరిగిపోని విషాదం నింపింది. దుర్గి మండలం అడిగొప్పల వద్ద ఆదివారం జరిగిన ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

18లో

అవినీతి కంపు



కుటుంబ సభ్యుల పేర్లతో సైతం బిల్లులు మార్చుకున్నట్లు రికార్డుల్లో నమోదైన దృశ్యం

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ పథకం అవినీతి ఊబిలో కూరుకుపోతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించాలని తలపెట్టిన కార్యక్రమం అక్రమార్కుల గనిగా మారింది. నిరుపేదలు మరుగుదొడ్లు నిర్మించుకోవడం ఇబ్బందికరమని భావించి ప్రభుత్వాలు నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్లకు అప్పగించగా వారు టీడీపీ నాయకులతో కుమ్మక్కై అక్రమాలకు తెరతీస్తున్నారు. అందుకు చక్కటి ఉదాహరణ ఈపూరు మండలం ఊడిజర్లలో ఇటీవల వెలుగు చూసిన ఘటన. ఏతావాతా ఒక్క గ్రామంలోనే దొంగ బిల్లులు పెట్టి రూ.30 లక్షలు మింగేసిన ఉదంతమిది..!

18లో

ఉసురు తీసిన అప్పుల ఊబి



- రైతు నర్సిరెడ్డి ఆత్మహత్య
- కారంపూడి మండలం కనగార్లపాడులో ఘటన


మెయిన్‌లో

భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన భర్త

- జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు
- పరారీలో నిందితుడు

సాక్షి

మన బాపట్ల



4 గుంటూరు | సోమవారం | జనవరి | 1 | 2018

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196

విద్యార్థులకు నగదు అందజేత

చింతాయపాలెం(కర్లపాలెం): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి తెలిపారు. చింతాయపాలెం ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థులైన ట్రిపుల్ ఐటీ చదువుతున్న మహేంద్రరెడ్డికి, పాల్‌టెక్నిక్ చదువుతున్న నారాయణకు ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున ఉపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం జననేస్తం ట్రస్టును ఏర్పాటు చేసి పేద విద్యార్థులను చదువులలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ ఎం.గోపి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న మల్లికార్జునరెడ్డి

రేపు రెండు గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు'

పిట్టలవానిపాలెం: మండలంలోని రెండు గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి-మాఊరు' ఐదవ విడత కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో యు. గణేష్‌బాబు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కోమలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, కోడూరు రామమందిరం వద్ద జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



బాపట్ల: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని బాపట్ల ప్రజాప్రతినిధులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, అన్నం సతీష్‌ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు గాదె వెంకటరెడ్డి, చీరాల గోవర్ధన్‌రెడ్డి, కేంద్రమాజీ మంత్రి పనబాక లక్ష్మీ, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చేజర్ల నారాయణరెడ్డి, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మరాజు, మోదుగుల బసవపున్నారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశరరావు, కోకి రాఘవరెడ్డి, దొంతిబోయిన సీతారామిరెడ్డి, షేక్.బాజీ, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు లేళ్ళవెంకటప్పయ్య శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

హోంగార్డు మృతి బాధాకరం

పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు



పిట్టలవానిపాలెం: రోడ్డు ప్రమాదంలో హోంగార్డు సాంబశివారెడ్డి మృతి చెందడం బాధాకరమని బాపట్ల డీఎస్పీ డి. గంగాధరం, హోంగార్డుల విభాగపు ఆర్ఐ ఎ. శ్రీనివాసరావులు అన్నారు. చందోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కారు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సాంబశివారెడ్డి అంత్యక్రియలను ఆదివారం ఆయన స్వగ్రామమైన దుండివారిపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో ఉండేవాడని తెలిపారు. హెల్మెట్ లేకుండా వెళ్లడం వలన శనివారం వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నట్లు తెలిపారు. హోంగార్డు ఆర్ఐ శ్రీనివాసరావు సాంబశివారెడ్డి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల నగదును అందించారు. ప్రభుత్వ పరంగా రావల్సిన సహాయాన్ని త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.









భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు నిండి, క్యూలు వెలుపలకు వచ్చాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

జీజీహెచ్ వైద్యసేవలు

10వ నంబర్ గది – గుండె జబ్బులు
20వ నంబర్ గది – సిటిఎస్ సర్జరీ
26వ నంబర్ గది – పిడియాట్రిక్ సర్జరీ
24వ నంబర్ గది – రక్తపరీక్షలు
4వ నంబర్ గది – ఎక్సరే పరీక్షలు
12వ నంబర్ గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబర్ గది – ఓపీ (ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు రాస్తారు)

డాక్టర్ ఆళ్లగోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పాదిలప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్(కొత్తబిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు(బైపాస్‌సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు చేస్తారు.

సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6 గంటలకు, సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 6 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 8.15 గంటలకు, సీట్లు 5 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (గరుడ) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 9 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 7 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలకు, సీట్లు0 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలకు, సీట్లు 1 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలకు, సీట్లు 24 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలకు, సీట్లు 25 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 23 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ) రాత్రి 10.15 గంటలకు, సీట్లు 23 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

సాగునీటి సమాచారం



దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు సీతానగరం వద్ద ఆదివారం 1,016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 776, బ్యాంక్ కెనాల్‌కు 50, నిజాంపట్నం కాల్వకు 51 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం 543.10 అడుగుల వద్ద ఉంది. ఇది 194.8467 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,540, ఎడమకాలువకు 7,194, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 95, ఎస్ఎల్‌బీసీకి 2,200, లాసెస్ 147 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 19,176 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జ లాశయం నుంచి సాగర్ జలాశయంకు 5,529 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 869.90 అడుగులు వద్ద ఉంది. ఇది 141.3585 టీఎంసీలకు సమానం.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	08	సొర	8, 12
వంకాయ	18, 24	పొట్ల	18,22
బెండ	25	పెద్ద చిక్కుళ్లు	32, 44
మిర్చి	20,26	చామ	35
కాకర	26, 35	కంద	25
బీర	28	బీట్‌రూట్	29
క్యాలీఫ్లవర్	15, 20	కీర	20
క్యాబేజి	13	ఫ్రెంచిబీన్స్	40
క్యారెట్	48	క్యాప్సికం	45
దొండ	12, 22	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,15
ఉల్లిపాయలు	42, 45	చిలగడ దుంప	20,28
గోరుచిక్కుళ్లు	20	పండుమిర్చి	35
దోస	22		

–కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	94, 102, 113
చికెన్ విత్ స్కిన్ :	182
చికెన్ విత్ స్కిన్‌లెస్ :	192

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.51

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
32.2°/14.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర


W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

చోరీ కప్పి పుచ్చుకునేందుకు హత్య

పోలీసుల అదుపులో నిందితుడు

బాపట్ల : వృద్ధురాలిని బెదిరించి దొంగతనానికి పాల్పడటం... ఆ నేరం ఎక్కడ బయటపడుతుందోననే భయంతో హత్య చేసి గుట్టుచప్పుడు కాకుండా ఉన్న ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. నిందితుడు చలంచర్ల వెంకయ్యను పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ డి.గంగాధరం విలేకరులకు వివరాలను వెల్లడించారు. సెప్టెంబరు 13న జమ్ములపాలెం రైల్వే బ్రిడ్జి ప్రాంతంలో ఉన్న ఓ పూరింట్లో వృద్ధురాలిని బెదిరించి ఆమె వద్ద నుంచి రూ.3 వేలు లాక్కొని వెళ్ళాడు. ఆ డబ్బుతో మద్యం సేవిస్తూ తెనాలిలోని నారాయణ అనే వ్యక్తితో పరిచయం పెంచుకున్నాడు. మద్యం మత్తులో వృద్ధురాలిని బెదిరించిన విషయం నారాయణకు చెప్పాడు. అయితే, కొద్ది రోజుల తర్వాత నారాయణ మద్యం మత్తులో వెంకయ్య స్నేహితుడు కృష్ణకు చోరీ విషయాన్ని చెప్పేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన వెంకయ్య మద్యం సేవించి నారాయణను అక్టోబరు 19న కర్రతో కొట్టి చంపేశాడు. మరుసటి రోజు ఉదయం నారాయణ మృతదేహం పక్కనే పడుకుని ఉన్న వెంకయ్యను అతని సోదరి పోలమ్మ చూసింది. చోరీ విషయం బయటపడుతుందని చంపేశానని ఆమెకు చెప్పి వెళ్లిపోయాడు. ఎంతసేపటికి రాకపోయేసరికి ఆమె వెళ్లి అతని అన్న శ్రీనివాసు, వదిన మల్లిని తీసుకువచ్చింది. దీంతో ముగ్గురూ శవాన్ని దూరంగా ఉన్న శ్మశానంలో పూడ్చి పెట్టారు. మూడు నెలల తర్వాత భయపడిన పోలమ్మ వీఆర్వో ద్వారా పోలీసులకు విషయం వివరించింది. దీంతో 24 గంటల్లోనే వెంకయ్యను అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ సమక్షంలో జనవరి 2న శవాన్ని వెలికితీయనున్నట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ వినయ్‌కుమార్, ఎస్సై రవిశంకర్‌రెడ్డి ఉన్నారు.


నిందితుడు వెంకయ్య

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

నలుగురికి తీవ్ర గాయాలు



నడికుడి (దాచేపల్లి) : ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన ఘటన నడికుడి మార్కెట్ యార్డు వద్ద ఆదివారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌కు చెందిన ఇమ్రాన్, షౌకత్‌అలీ, రషీద్‌లతో పాటుగా మరో ఇద్దరు కారులో గుంటూరు వైపునకు వెళ్తున్నారు. మార్కెట్ యార్డు వద్ద రోడ్డుపై నడుస్తున్న మహిళను తప్పించబోయి ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. అందులో ఉన్న ఇమ్రాన్, షౌకత్‌అలీ, రషీద్‌లతో పాటు మహిళ తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనం ద్వారా క్షతగాత్రులను పోలీసులు గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి


ఘటనా స్థలిలో మస్తాన్‌రెడ్డి మృతదేహం

నాదెండ్ల (చిలకలూరిపేట) : గుంటూరు – కర్నూలు రాష్ట్రీయ రహదారిపై సాతులూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు దుర్మరణం పాలయ్యాడు. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఫిరంగిపురం మండలం మేరిగపూడి గ్రామానికి చెందిన చేవూరి మస్తాన్‌రెడ్డి (39) అనే రైతు తన ద్విచక్ర వాహనంపై ఆదివారం వ్యక్తిగత పనుల నిమిత్తం నరసరావుపేట బయలుదేరాడు. సాతులూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు రాగానే నరసరావుపేట నుంచి గుంటూరు వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. దీంతో మస్తాన్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య కృష్ణకుమారి, కుమారులు పవన్‌కుమార్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.



108లో ప్రసవించిన కోటమ్మ

108లో ప్రసవం

ఈమని (దుగ్గిరాల) : 108 వాహనంలో ఓ గర్భిణి ప్రసవించిన ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ఈమని గ్రామానికి చెందిన వి.కోటమ్మకు తెల్లవారుజామున పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. కోటమ్మను 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా ఈమని గ్రామ శివారులో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అక్కడే కాన్పు చేశారు ఆమె ఆడ పిల్లకు జన్మనిచ్చింది. 108 ఈఎన్‌టీ ఆనంద్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆమెకు వైద్య సేవలు అందించాడు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు.

బెల్ట్ షాపుల నియంత్రణలో విఫలం

వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రావి





ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు రావి వెంకటరమణ. వేదికపై అఖిలపక్ష నాయకులు, హాజరైన ప్రజానీకం

పొన్నూరు (చేబ్రోలు) : పచ్చని సంసారాల్లో చిచ్చు రేపుతున్న మద్యం బెల్టు షాపులను నియంత్రించటంలో టీడీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, పొన్నూరు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త రావి వెంకటరమణ విమర్శించారు. విచ్చలవిడిగా పెరిగిపోతున్న మద్యం బెల్టు షాపులను నియంత్రించాలని కోరుతూ పొన్నూరు పట్టణంలోని ఆచార్య ఎన్జీ రంగా విగ్రహం వద్ద ఆదివారం అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చని టీడీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. బెల్టు షాపుల రద్దుకు సీఎం చంద్రబాబు తొలి సంతకం చేశారని, అయితే ఎక్కడా బెల్టుషాపుల నియంత్రణ జరగలేదన్నారు. మద్యం మహమ్మారికి ఎందరి జీవితాలో గాలిలో కలిసిపోవటమే కాకుండా కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో 600కు పైగా హామీలిచ్చిన బాబు ఏ ఒక్కదాన్నీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార టీడీపీ మద్యం తాగండి, తాగి ఊగండి అన్న నినాదంతో విచ్చలవిడిగా బెల్టు షాపులను నడుపుతోందన్నారు. టార్గెట్లు ఇచ్చి మద్యం విక్రయాలు సాగిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మేకతోటి సుచరిత మాట్లాడుతూ నవ్యాంధ్రను మద్యాంధ్రగా మార్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు.

పొన్నూరు జెడ్పీటీసీ, కాపు సంఘం నాయకుడు కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచినీరు దొరకని ఊరు ఉందేమో కాని మద్యం దొరకని గ్రామమే లేదని ఎద్దేవా చేశారు. బెల్టు షాపుల వల్ల యువత పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు కేవీ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ జాతీయ రహదారులపై మద్యం షాపులకు అనుమతి ఇవ్వవద్దని జీవో జారీ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వాటిని రాష్ట్ర రహదారులుగా మార్చి విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయటం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు తన్నీరు కిషోర్, సీపీఐ ఎంఎల్ నాయకుడు పరశురామయ్య, ఆమ్‌ఆద్మీ నాయకులు గాజుల నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.రూత్‌రాణి, కాపు సంఘం నాయకులు జి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వడ్రాణం ప్రసాదరావు, బొనిగల వేణు ప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, బోయిన శివనాగరాజు తదితరులు ఉన్నారు.

‘శ్రీకారం’ నాటికకు బహుమతుల పంట

ఉత్తమ ప్రదర్శన సహా ఐదు బహుమతులు



శ్రీకారం నాటిక బహుమతులను స్వీకరించిన నటుడు, దర్శకుడు గోపరాజు విజయ్

తెనాలి : పట్టణంలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో అయిదు రోజులుగా జరిగిన పోలేపెద్ది నరసింహమూర్తి, తుమ్మల వెంకట్రామయ్య, ఎన్టీ రామారావు కళా పరిషత్ ఉభయ రాష్ట్రాలస్థాయి ఆహ్వాన నాటికల పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. శ్రీ సాయి ఆర్ట్స్, కొలకలూరు నాటక సమాజం ప్రదర్శించిన ‘శ్రీకారం’ నాటిక ఉత్తమ ప్రదర్శన బహుమతితో సహా అయిదు బహుమతులను గెలిచింది. ఇందులో నటించిన తండ్రీ కొడుకులు గోపరాజు రమణ ఉత్తమ నటుడుగా, గోపరాజు విజయ్ ఉత్తమ దర్శకుడిగా ఎంపిక కాగా, సురభి ప్రభావతి ఉత్తమ సహాయ నటి బహుమతిని దక్కించుకున్నారు. ‘శ్రీకారం’కు సంగీత సహకారం అందించిన టి.సాంబశివరావు ఉత్తమ సంగీతం బహుమతిని అందుకున్నారు. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా చైతన్య కళాస్రవంతి, ఉక్కునగరం సమాజం ప్రదర్శించిన ‘నాన్నా నువ్వో సున్నావా’ ఎంపికైంది. ఇదే నాటిక రచయిత స్నిగ్ధ ఉత్తమ రచన బహుమతిని గెలుచుకోగా, జ్యూరీ అవార్డు ఆదివారం ప్రదర్శించిన ‘తలుగు’ నాటికకు దక్కింది. ఉత్తమ నటిగా గుడివాడ లహరి (గోవు మాలచ్చిమి), ఉత్తమ ఆహార్యం థామస్ (పితృదేవోభవ), ఉత్తమ రంగాలంకరణ పి.బాబూరావు (మధుర స్వరం), ఉత్తమ ప్రతినాయకుడు పీసీహెచ్ సత్యనారాయణ (మధుర స్వరం), ఉత్తమ హాస్య నటుడు కె.మనోరంజన్ (జీవన యానం), ఉత్తమ క్యారెక్టర్ నటుడు చెరుకూరి సాంబశివరావు (గోవు మాలచ్చిమి), ఉత్తమ సహాయ నటుడుగా పి.బాలాజీనాయక్ (నాన్నా నువ్వో సున్నావా) అందుకున్నారు. మరో అయిదు గురు శివవరప్రసాద్ (తలుగు), దాసరి రాధాకృష్ణ (మధుర స్వరం), చిల్లర సుబ్బారావు (కొడుకు), ప్రసన్న (కరపత్రం), టి.నాగేశ్వరరావు (పితృదేవోభవ)కు జ్యూరీ అవార్డులు ప్రకటించింది. న్యాయ నిర్ణేతలుగా ఎస్ఎస్ఆర్‌కే గురుప్రసాద్ (కాకినాడ), కేవీ బలరామమూర్తి (హైదరాబాద్), పోలిశెట్టి రామారావు (ఫిరంగిపురం) వ్యవహరించారు.

కళా పరిషత్ కన్వీనర్ షేక్ జానిభాషా అధ్యక్షత వహించిన బహుమతి ప్రదానోత్సవ సభలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కేంద్ర సెన్సారు బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, ఆరాధ్యుల వెంకటేశ్వరరావు, కావేటి సామ్రాజ్యం, కౌన్సిలరు అన్నం మల్లేశ్వరి, సొపాటి కిరణ్ పాల్గొన్నారు. కళా పరిషత్ అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణశెట్టి, ఇతర కార్యవర్గసభ్యులు పర్యవేక్షించారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చిట్టినగర్ (విజయవాడ వెస్ట్) : ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి నైనవరం ఫ్లైఓవర్‌పై చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మోపెడ్ వెనుక కూర్చుని ఉన్న వ్యక్తి మరణించగా, మోపెడ్‌ను నడుపుతున్న వ్యక్తి తలకు హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం పూర్ణానందపేటకు చెందిన సయ్యద్ షరీఫ్ (35) పాముల కాల్వ సమీపంలోని ఓ వెల్డింగ్ షాపులో హెల్పర్‌గా పని చేస్తుంటాడు. ఆదివారం సాయంత్రం పని ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. షేక్. ఖాజాకు చెందిన ద్విచక్రవాహనం నడుపుతుండగా, షరీఫ్ వెనుక కూర్చున్నాడు. నైనవరం ఫ్లైఓవర్ పైకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న బస్సును మోపెడ్ ఢీ కొట్టింది. దీంతో మోపెడ్ నడుపుతున్న ఖాజా చిన్న పాటి గాయాలతో బయటపడగా, షరీఫ్ తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంతో ఫ్లైఓవర్‌పై పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిపిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న సీఐ దుర్గారావు ఫ్లైఓవర్‌పైకి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అశ్రునయనాలతో అంత్యక్రియలు

పుల్లూరు (మైలవరం): మైలవరంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆదివారం మండలంలోని పుల్లూరులో గ్రామస్తులు ఆశ్రు నయనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన వారు నలుగురు ఒకే రోజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడాన్ని గ్రామస్తులు, ముఖ్యంగా ఎస్సీకాలనీ వాసులు జీర్ణించుకోలేక పోతున్నారు. సగ్గుర్తి లత (40), గరికపాటి నాగమణి(25), మందా రాజేశ్వరి(19), గరికపాటి నాగేశ్వరరావు(34), మందా రూతమ్మ(40) మృతిచెందారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలముకొన్నాయి. సగ్గుర్తి లత, గరికపాటి నాగమణి, గరికపాటి నాగేశ్వరరావులు పుల్లూరు గ్రామానికి చెందిన వారు కావగడంతో గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మందా రాజేశ్వరి, మందా రూతమ్మలు జి.కొండూరు మండలం చేగిరెడ్డిపాడు గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలోనే అంత్యక్రియలు చేశారు.

కేసు నమోదు: రోడ్డు సంఘటనపై కారు నడిపిస్తున్న రాహుల్ అనే ఇంజినీరింగ్ విద్యార్థిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. అతివేగంగా కారు నడిపి ప్రమాదానికి కారకుడైనట్లుగా కేసుపెట్టామని పోలీసులు తెలిపారు.

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలుచేయాలని వినతి



ఉప రాష్ట్రపతి వెంకయ్యకు మెమోరాండం అందజేస్తున్న యూనియన్ సభ్యులు

పామర్రు : ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్(జడీఎస్) యూనియన్ సమస్యలపై కేంద్రం ఏర్పాటు చేసిన కమలేష్ కమిటీ సిఫార్సులను సత్వరమే అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయవాడలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు వినతిపత్రం ఇచ్చామని యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాకర్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఉపరాష్ట్రపతి స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దోమా రఘుబాబు, ఆల్ ఇండియా పోస్టల్‌గ్రూపు సీ జనరల్ సెక్రటరీ ఎస్‌కె.లాలావజీర్, జీడీఎస్‌ల పీ 4 యూనియన్ ప్రతినిధులు తోట రమేష్, ఎం సుమన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

భారీగా పందెం కోళ్లు స్వాధీనం

చిట్టినగర్ (విజయవాడ వెస్ట్) : సంక్రాంతి పందేల కోసం పెంచుతున్న కోళ్ల స్థావరంపై ఆదివారం కొత్తపేట పోలీసులు దాడి చేశారు. 30 పందెం కోళ్లతో పాటు నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... అంబాపురం గ్రామపంచాయితీ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డు చివరన ఉన్న సుందరయ్యనగర్ కట్ట ప్రాంతంలోని ఓ రేకుల షెడ్డులో భారీగా పందెం కోళ్లను పెంచుతున్నారని పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులు ఆ షెడ్డును పరిశీలించగా 30 కోళ్లను పందేలకు సిద్ధం చేస్తున్నట్లు గుర్తించారు. షెడ్డులో కోళ్లను పెంచుతున్న బాలి గోవిందును అరెస్టు చేశారు. ఈ వ్యవహారం వెనుక ఎవరైనా ఉన్నారా అనే దిశగా పోలీసులు విచారణ చేపట్టారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందేల కోసం భారీగానే పెంపకాలు చేస్తున్నారని సమాచారం.

భారత్ అద్భుత విజయాలు సాధించాలి

మహిళల జట్టు కెప్టెన్ మిథాలీ రాజ్



కేక్‌ను కట్ చేస్తున్న మిథాలీ రాజ్

గుంటూరు స్పోర్ట్స్: నూతన సంవత్సరంలో భారత్ అద్భుత విజయాలు సాధించాలని ఇండియా మహిళ జట్టు కెప్టెన్ మిథాలి రాజ్ అన్నారు. ఆదివారం మంగళగిరిలోని ఏసీఏ క్రికెట్ అకాడమిలో నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిథాలి రాజ్ కేక్‌ను కట్ చేశారు. 2018లో భారత దేశం క్రీడా రంగంలో అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏసీఏ సభ్యుడు, సీనియర్ క్రికెటర్ అన్నంరాజు సాయిరామ్ పాల్గొన్నారు.

కోర్టుకు వెళుతుండగా ఇద్దరు బాలురకు అస్వస్థత

పట్నంబజారు: పోలీసుస్టేషన్ నుంచి కోర్టుకు తీసుకుని వెళుతుండగా ఇద్దరు బాలురు అస్వస్థతకు గురైన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. రాజీవ్ గాంధీ నగర్, సమతా నగర్‌కు చెందిన ఇద్దరూ కిడ్నాప్ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరిని ఆదివారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచేందుకు వెళుతున్న క్రమంలో వాంతులు చేసుకున్నారు. దీంతో జీజీహెచ్‌కు తరలించి చికిత్సను అందజేస్తున్నారు. ఇద్దరూ శనివారం ఎలుకల మందు తిన్నారని, జీజీహెచ్‌లో చికిత్స తీసుకుని ఆ రోజు రాత్రే వెళ్లిపోయారని ఎస్ఐ సీహెచ్.కిశోర్ తెలిపారు. ఈ ఘటనపై కూడా విచారణ చేస్తున్నామని, ప్రస్తుతం వారికి ప్రమాదం లేదని వివరించారు.

కూతురిని చూద్దామని వెళుతూ మృత్యువాత

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడి మృతి



ప్రమాదంలో మృతి చెందిన పతకమూరి సాంబశివరావు

పేరేచర్ల: కూతురుని చూద్దామని వెళుతున్న ఆ తండ్రిని మార్గంమధ్యంలోనే మృత్యువు లారీ రూపంలో కబళించింది. ఈ హృదయ విదారకర సంఘటన ఆదివారం పేరేచర్ల కూడలికి సమీపంలో గుంటూరు వైపు వెళ్లే ప్లైఓవర్ బ్రిడ్జిపై చోటు చేసుకోంది. పాలడుగు గ్రామానికి చెందిన పతకమూరి సాంబశివరావు (55)కు కొడుకు, కూతురు ఉన్నారు. ఆమె భర్తతో విజయవాడలో ఉంటోంది. చూసొద్దామని సాంబశివరావు అక్కడకు బయలుదేరాడు. గుంటూరులో పని ఉందని మర్రి సాంబశివరావు చెప్పడంతో ఇద్దరూ బయలుదేరారు. పేరేచర్ల కూడలికి సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపైకి రాగానే సత్తెనపల్లి నుంచి గుంటూరు వెళుతున్న లారీ వేగంగా వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో సాంబశివరావు ఫుట్‌పాత్‌పై ఉన్న దిమ్మెకు తల తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలతో ఉన్న మర్రి సాంబశవరావును చికిత్స నిమిత్తం 108లో గుంటూరు సమగ్ర ఆసుపత్రికి తరలించారు. మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన లారీతో పాటు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.



కక్షిదారులకు సత్వర న్యాయం ధ్యేయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ



కోర్టు ప్రారంభోత్సవంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ, ఎమ్మెల్యే పీఆర్కే తదితరులు

మాచర్ల: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో రెండో అదనపు సివిల్ కోర్టును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసులు త్వరగతిన పరిష్కరించడంలో న్యాయవాదులు చొరవ చూపాలన్నారు. అనేక అంశాలపై న్యాయవాదులకు సూచనలు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, న్యాయవాది పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ, మాజీ అధ్యక్షుడు సీహెచ్. నాగిరెడ్డి, స్థానిక సివిల్ జడ్జిలు ఎ.అజయ్‌కుమార్, సులోచనరాణి, రిటైర్డ్ ఐజీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. గురజాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ర్ధులు శ్వేత మాధురి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.















Praja Sankalpa Yaatra

నవ సంకల్పం



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర







అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన

...రణం చేస్తున్న





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

AUTO MOBILE



VEHICLE FOR SALE

■**SNR CARS:** కార్లుఅమ్మాలన్నా కొనాలన్నా సంప్ర॥ పార్కింగ్‌సేల్ కలదు. మీ కారుకి మంచి రేటు ఇప్పించబడును. Maruti nexa show room ఎదురు,GNT.✆8885152333,70750 52345 [G-676372]

EDUCATION



■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటీ శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-676311]

■డిసెంబర్ బ్యాచ్‌తో **One Sitting** లోను/2½ సం॥లోను Dis/FailవారుBTech,BSc,BCom MBA,DEdలను, ఒకేసం.లో ఇంటర్,10thలను పాస్‌తోపొందుటకై శ్రీసత్యసూర్య9346446079 [G-676309]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-691]

REALESTATE



■నవ్యాంధ్ర రాజధానికి దగ్గరలో తాడికొండ-పొన్నెకల్లు మధ్యలో CRDA అప్రూవల్ ప్లాట్స్ అందరికి అందుబాటు ధరలో అమ్మకమునకు కలవు. 9966264351, 8886555527 [G-676640]

■గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్&జనచైతన్యప్లాట్లుఅ/కొసంప్ర॥ 97052 29529 [G-676550]

FLAT FOR SALE

■గుంటూరు శ్యామలానగర్ 11వలైనులో 1BHK ఫ్లాట్ (550Sft) స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం కలదు 78427 62527 జన్యూన్ బయ్యర్స్‌కు ప్రాధాన్యత. [G-696639]

■గుంటూరుసిటీ గోరంట్ల హోసన్నామందిర్ దగ్గర 2BHK,3BHKఫ్లాట్స్SFT-Rs.3600లకే &గుంటూరు బస్టాండ్ నుండి 2KM దూరంలో 2BHK ఫ్లాట్స్ SFT2700లకేలోనుసౌకర్యంకలదు.9553771089 [G-676392]

■గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250Sft గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగినది. Bank లోన్ సౌకర్యం మరియు తియ్యని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ అండ్ డెవలపర్స్. Ph: 9346441024 [G-661]

■**HCL, IT** పార్క్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ & NH5కు 200 మీ॥ దూరంలో అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, సూపర్‌మార్కెట్ మొ॥ సౌకర్యాలతో 2 & 3 BHK ఫ్లాట్స్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 96429 38555 [B-2475]

HOUSE FOR SALE

■గుంటూరు, గోరంట్ల శివాలయం గుడికి తూర్పు వైపున హరిప్రియ గంగ కన్‌స్ట్రక్షన్స్ వారి 125గ॥ల లో డూప్లెక్స్, ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9948557213 [G-676714]

LAND FOR SALE

■గుంటూరు సిటీ గోరంట్ల తూర్పుబజార్ లోని శివాలయం ప్రక్కన 192 చ॥గ॥ తూర్పుఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు✆9866334809, 9177377803 [G-676705]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

LEASE WANTED

■స్పోర్ట్స్ అకాడమి నిమిత్తము పలకలూరు రోడ్డు రింగ్‌రోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములలో 4ఎకరములు లీజుకు కావలెను. సంప్రదించండి. 99485 25695, 91007 71634 [G-676418]

TOLET

■గుంటూరు తారకరామానగర్ 10వలైనులో రామకృష్ణమిషన్ ప్రక్కన మీనాక్షి ఫామ్స్‌లో 2బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 103 అన్ని సౌకర్యములతో అద్దెకు ఇవ్వబడును. ✆9581535291 [G-676377]

■2వ ఫ్లోర్, 1100 చ॥అ॥, 12/1, అరండల్ పేట డోర్ నెం. 6-12-47, కార్పొరేట్ ఆఫీసులకుగాని, వ్యాపార సంస్థలకు గాని అద్దెకు ఇవ్వబడును. ✆ 98498 05596 [G-1920]

TOLET COMMERCIAL

■గుంటూరు అరండల్‌పేట 9/1లోని మంద పాటి మాన్షన్ నందు 500Sftఆఫీసులకు, వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు✆ 9441244650 [G-676706]


SERVICES



బైబిల్

■నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలనుసరాళముచేయును.సామె॥3:5,6డి.తిమోతిరెడ్డి [G-676333]

ASTROLOGY



■శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయము. డి.నెం: 5-21-71/2. 2/12, బ్రాడీపేట, గుంటూరు. 93943 09638, 93900 25758 [G-676592]

■ముఖం చూచి జ్యోతిష్యంచెప్పబడును. ప్రేమ,పెళ్ళి, ఉద్యోగం,వ్యవసాయం ఎటువంటి సమస్యలకైన పరిష్కారం గ్యారెంటిగా చూపబడును. ఓంకారం కొండ దేవతలజ్యోతిష్యాలయం,గుంటూరు✆7330848744 [G-676361]



AGRI BUSINESS

■పెట్టుబడి మాది. ఆదాయం మీది. మంచి నాణ్యత గల సేంద్రీయ (ఆర్గానిక్) ఎరువులు మార్కెటింగ్ ద్వారా ఆదాయం పొందండి. రైతుమిత్ర పాయింట్ కొరకు సంప్రదించండి. రైతుమిత్ర ఆర్గానిక్స్ ✆ 9121998277, 9121514173. [B-0886526]

BUSINESS OFFER

■వయస్సుతో నిమిత్తం లేని ఎటువంటి పెట్టుబడి లేని బిజినెస్ చేయాలన్న ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి సువర్ణ అవకాశం. సంప్ర॥ 7989688520 [G-623]

క్రొవ్వొత్తుల తయారీ

■ శ్రీ క్యాండిల్స్ తెనాలి. క్రొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. అచ్చు, మైనం అమ్మబడును. తయారు చేసిన క్యాండిల్స్ కొనబడును. 73827 49492 [G-696640]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 70956 15131 [G-676378]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940 [C-885023]

■**Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

HEALTH CARE



■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు, షుగర్‌కు. గుంటూరు : TVL తెనాలి వెంకటేశ్వర్లు లాడ్జి, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1, 15 తేదీల్లో మందులు. [V- 628]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

MARRIAGE SERVICES

■నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో... యాదవ వివాహ పరిచయ వేదిక : ప్రతి నెల 2వ తేది సమయం: 9am - 2pm, స్థలం: అఖిల భారత యాదవ మహాసభ నగర కార్యాలయం ర్యాన్ హౌస్ వెనుక 5వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు. ఫీజు: 1000/-. సుందరయ్య యాదవ్: 99497 12838. [NA-3741]

WANTED



■రేపల్లె దగ్గరున్న సజ్జావారిపాలెం, భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు ఆసక్తి గల వ్యక్తులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + వసతి. అనుభవానికి ప్రత్యేక పరిగణన. 9246164672 [G-676419]

■వైన్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన క్యాషియర్స్, క్లీనింగ్‌బాయ్స్, హెల్పర్స్ కావలెను. వసతి+ భోజన సౌకర్యం కలదు. సంప్రః 7032784260 [G-505]

■గుంటూరు ప్రముఖ హాస్పటల్ నందు పనిచేయుటకు ANM / GNM, B.Sc Nurses కావలెను. సంప్ర॥ 96401 20027, 98481 34028 [G-6016]

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దనే పార్ట్‌టైం పోస్టల్ కవర్ల పై అడ్రస్ వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వారం పేమెంట్స్. సంప్రః రాజు. Ph: 99516 09949 [G-676318]

■ రాయల్ కన్సల్టెన్సీ వారు ఆఫర్ మీ ఇంటి వద్దనే ఉంటూ రికార్డ్ రైటింగ్ వర్క్స్ వ్రాస్తూ అధికంగా సంపాదించండి. వారం వారం పేమెంట్స్.Qlf.10th. Guntur✆ 7993027980 [G-676320]

■గుంటూరులో పనిచేయుటకు లేడిటెలికాలర్స్ కన్ఫర్మేషన్‌కు 40Nos కావలెను. అ:10th-డిగ్రీ, T:9:30AM - 5:30PM నోటార్గెట్స్ + స్పాట్ జాయినింగ్ ✆8297826966, 9160338259 [G-676299]

■**RainbowPlacementJobs**వారికి కం॥ఆపరేటర్స్-10,సూ॥వైజర్స్-20,ఇన్‌ఛార్జి-10,అకౌంటెంట్-5, రిసెప్షనిస్ట్-5,టెలికాలర్స్-10, బ్యాంక్ మా॥ ఎగ్జిక్యూటివ్స్-5 అ:7th-PG✆9652847439 [G-676300]

■కం॥ఆపరేటర్స్, అకౌంటెంట్స్, రిసెప్షనిస్ట్ టెలీకాలర్స్, సూ॥వైజర్స్, మనీరికవరీ, ఎగ్జిక్యూటివ్స్, ఇన్‌ఛార్జెస్, ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్. అ:7th-PG✆7993976590 [G-676380]

■గుంటూరు లక్ష్మీపురం మాంటిస్సోరి E.M స్కూల్ నందు పనిచేయుటకు ఆయాలు, వ్యాన్‌క్లీనర్స్ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలి (భార్య భర్త మాత్రమే) కావలెను. సంప్ర॥ 81214 00100 [G-1081]

■హాస్టల్‌లోనే వుంటూ 40 మంది పిల్లలకు వంట చేసే వంట మనిషి కావలెను. 45 సం॥లోపు వయస్సు వారు మాత్రమే అర్హులు. సంప్రదించండి. 94401 81403 [G-688]

■రియల్‌ఎస్టేట్ అంతం కాలేదు మళ్ళి ఆరంభం. పెట్టుబడి లేకుండా ఆర్థికంగా ఎదుగుదలకు రియల్ ఎస్టేటు సరైనది. మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. సంప్ర॥ 95816 56095 [G-160]

■ప్రముఖ హాస్పిటల్ గుంటూరు నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) మరియు రిసెప్షనిస్టులు కావలెను✆9100059706, 9100059705 [G-676383]

■**Wanted Fulltime Lady Faculty** to teach MS-Office, DTP, & Part Time Faculty to teach C, Multimedia, Tally and all other subjects. Bright Computers ✆9494499254 [G-676704]

■ప్రముఖ బ్యాంక్ నందు పర్సనల్ లోన్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హతః డిగ్రీ-M.Tech Salary: 10,000 + అలవెన్స్ + Ince. సంప్ర॥ 91601 82188 [G-613]

■గుంటూరులో ప్రముఖ స్కూల్ నందు మార్వల్ వ్యాన్ నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. జీతం: 9000 సంప్ర॥ ✆6281095507 [G-676330]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు. ఉచితభోజన వసతి.అర్హతః10thఆపైన, వయస్సుః 18-30 సం॥ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్రః 8125894085, 8142282564 [G-611950]

■గ్రామీణప్రాంతములో నివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమైనవి.భోజనం&హాస్టల్‌వసతిఉచితంEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676389]

■గుంటూరులోని బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, వెయిటర్స్, సప్లయర్స్ కావలెను. వసతి+భోజన సదుపాయం కలదు. సంప్ర॥ 7032784260 [G-500]

■ప్రముఖ కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్ నందు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ & Padogology బోధించుటకు అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. రిటైర్డ్ అధ్యాపకులకు ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్రదించండి. 9700444145, 7981918908 [G-618193]

■ **AXIS Bank (DSA)** పర్సనల్ లోన్స్, హోమ్ లోన్స్, మార్టగేజ్, టీమ్ ఓవర్ లోన్స్ మార్కెట్ చేయుటకు బ్యాంకింగ్ రంగంలో అనుభవం గల ఎగ్జిక్యూటివ్స్ కావలెను. P/F, Loans కావలసినవారు కూడా సంప్ర : ✆ 73865 55568, mail : bankloans999@gmail.com [B-2471]

■మీ జిల్లాల్లోని ప్ర॥ ప్రై॥ LTD కం॥లకు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■ అకౌంటెంట్లు, డిటిపి ఆపరేటర్లు కావలెను. అనుభవంగల లేడీ అకౌంటెంట్లు, డిటిపి ఆపరేటర్లు కావలెను. మాంటిస్సోరి కాలేజి, Opp: ఆల్ ఇండియా రేడియోస్టేషన్, బందరు రోడ్డు, విజయవాడ [B-0926681]

■ **Work from Home. are you** Looking for part time Jobs? Cont : ✆ 9985352849, 9985336827. [B-595830]

■ ట్రైనింగ్ విత్ ప్లేస్‌మెంట్. మా వద్ద **A/c**లు, సిసి టివి కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు ప్రింటర్స్, రిపేరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. రూం + భోజనం ఫ్రీ. ✆ 9160963361, 0866-6622218. [B-595831]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు ఆటో నగర్, మంగళగిరి, విజయవాడ మధ్య ప్రాంతాలలో 12, 8 గం॥ డ్యూటీ, వ॥ 45సం॥లోపు. Qly: 10thP/f. ✆ 9490248039, 9490380213. [B-595837]

■ లీకేజి సమస్యలా 15 సం॥ల అనుభవంతో మీ గృహములోని బాత్రూమ్ స్లాబ్ లీకేజిని అత్యాధునిక పద్ధతుల ద్వారా సత్వరమే నివారించబడును. సంప్ర. ✆ 95817 33666, 95533 07221 [B-873]

■ స్పాట్ జాయినింగ్ ! మీ జిల్లాలోని ప్రముఖ LTD కం.లో సూ॥వైజర్స్, టీమ్‌లీడర్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+OT, రూం+మీల్స్‌ఫ్రీ. Qly:8th+ఆపైన. సంప్ర :J.K. ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ 142/బి, మైత్రినగర్, మియాపూర్.8374639850, 9533412563. [H-695916]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 9010583302 ✤ పిడుగురాళ్ల - 9010001840✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9010962225 ✤ మంగళగిరి - 99122 20356

15 లక్షల ఎకరాలతో భూబ్యాంకు ఏర్పాటు

(తాడేపల్లి రూరల్) : సీఎంచంద్రబాబునాయుడుకు భూదాహం పట్టిందని, రాష్ట్రంలో 15 లక్షల ఎకరాలతో భూబ్యాంకు ఏర్పాటుచేసి, విదేశీ కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ భూపరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం రాజధాని అమరావతి సీడ్ క్యాపిటల్‌లోని గ్రామాల్లో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనకు వ్యతిరేకంగా ఉండవల్లిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. వంద ఎకరాలు అవసరం ఉన్న చోట వెయ్యి ఎకరాల భూమిని రైతుల నుండి గుంజుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని వెంకటేశ్వర్లు విమర్శించారు. రాజధాని నిర్మాణానికి 5వేల ఎకరాలు సరిపోతుందని తెలిపారు. పూలింగ్ పేరు చెప్పి 35వేల ఎకరాలు సమీకరణ చేశారని, ప్రభుత్వానికి, అటవీ భూములకు సంబంధించి మరో 60వేల ఎకరాలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేశారని తెలిపారు.

- వంద ఎకరాలు అవసరమున్న చోట వెయ్యి గుంజుకుంటున్నారు
- భూ పరిరక్షణకమిటీ సభ్యులు

డిజైన్ల కోసం తిరుగుతున్నారు

మూడేళ్ల నుంచి డిజైన్ల కోసం ప్రపంచమంతా తిరుగుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, క్రిడా కన్వీనర్ సీహెచ్. బాబూరావు అన్నారు. ఇందుకోసం ప్రజలు డబ్బులు వేలకోట్లు దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. రైతుల నుంచి సేకరించిన భూముల్లో 1,690 ఎకరాలు సింగపూర్ కంపెనీలకు అప్పగించింది వాస్తవం కాదా చెప్పాలని అన్నారు. ఉండవల్లి, పెనుమాక, భూములు ఏ కార్పొరేట్ శక్తులకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు, కూలీల నోట్లో మట్టికొట్టే చర్యలకు తాము వ్యతిరేకమని వెల్లడించారు.



మాట్లాడుతున్న సీహెచ్.బాబూరావు

1.60 లక్షల ఎకరాల భూమిని కాజేశారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

రాష్ట్రంలో 1.60 లక్షల ఎకరాలు భూమి కాజేసి, కంపెనీలకు కట్టబెట్టి రాబోయే ఎన్నిల్లో అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. లాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ, వామపక్షాలు గళమెత్తి ప్రజల తరపున పోరాడుతున్నా ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అన్నారు.

సీఆర్‌డీఏ చట్టంలో పొందుపరిచిన అంశాలను కూడా ప్రభుత్వమే ఉల్లంఘిస్తుందని అన్నారు. 15 రోజుల్లో అభ్యంతరాలు చెప్పమని చట్టంలో పేర్కొన్న ప్రభుత్వం, ఇంతవరకు అభ్యంతరాలు ఎందుకు స్వీకరించలేదని ప్రశ్నించారు. భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు ఎక్కడిస్తారో... రిజిస్ట్రేషన్ ఎప్పుడు చేస్తారో... చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధానిలో వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, వృత్తిదారుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామకంఠాల సంగతి కూడా ఇంతవరకు తేల్చలేదని తెలిపారు. ఎస్ఆర్‌యం వంటి ప్రైవేటు వ్యక్తులకు రైతుల భూములను కారుచౌకగా కట్టబెడుతున్నారని తెలియచేశారు.

పచ్చ చొక్కలకు దోచిపెట్టే పథకం

రాజధానిలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులను చేసి పచ్చచొక్కాల కార్యకర్తలకు దోచిపెట్టే పథకం అమలుచేస్తున్నారని మరో భూపరిరక్షణకమిటీ కన్వీనర్ పూల పెద్దిరెడ్డి విమర్శించారు. భూమిపై ఉన్న రైతులకు, కౌలురైతులకు పట్టాలు, భూమి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం పెద్దోళ్ళకు భూములు కట్టబెట్టే పనిలో ఉందని అన్నారు. మానసిక క్షోభకు రైతులను గురిచేస్తున్న ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.

ఈ సభలో ఏపీ రైతు సంఘం నాయకులు పి.నరసింహారావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నేత టి.రామకృష్ణా రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు జొన్నా శివశంకరరావు, సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ప్రముఖ న్యాయవాది నిర్మలత, వివిధ పార్టీల నాయకులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, పి.కృష్ణమూర్తి, దంటు బాలాజీరెడ్డి, ఎం.దామేశ్వరరెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, ఎస్‌కె.పీరూసాహెబ్, పూర్ణచంద్రరావు, ఈమని రామారావు, బూరుగ వెంకటేశ్వర్లు, గాదె సాంబశివరావు, రాజధానిలోని వివిధ గ్రామాలనుండి రైతులు హాజరయ్యారు.



పూల పెద్దిరెడ్డి, భూ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్

రూరల్ జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ బాధ్యతల స్వీకరణ



ఎస్పీ వెంకటప్పలనాయుడును కలసి కరచాలనం చేస్తున్న అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

గుంటూరు: ఇటీవల జరిగిన ఏఎస్పీల బదిలీల్లో భాగంగా నల్గొండ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్పీ ఎం. వెంకటేశ్వర్లును గుంటూరు రూరల్ జిల్లా క్రైమ్స్ అదనపు ఎస్పీగా బదిలీ చేయడంతో ఆదివారం ఎస్పీ సీహెచ్ వెంకటప్పలనాయుడు నుంచి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం డీఐజీ కేవీవీ గోపాలరావును మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును సీసీఎస్ డీఎస్పీ ఎస్. కృష్ణకిషోర్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పరిచయం చేసుకుంటూ వారి వివరాలను తెలిపారు.

జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

నరసరావుపేట ఈస్ట్ : జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా బాలుర సీనియర్ విభాగం ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేసింది. సత్తెనపల్లి రోడ్డులోని స్టేడియంలో నిర్వహించిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచిన 20మంది క్రీడాకారులను ఎంపికచేశారు. ఎంపికైన జట్టు జనవరి 2వ తేదీ నుంచి కృష్ణా జిల్లా మైలవరం జరగనున్న రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటుందని జిల్లా అసోసియేషన్ కార్యదర్శి జి.వి చంద్రశేఖరరావు తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎన్.సురేష్‌కుమార్, షేక్ కరీముల్లా, స్టేడియం కమిటీ కన్వీనర్ మందాడి రవి పాల్గొన్నారు.

గుంటూరు చేరుకున్న ఎస్‌పీఎఫ్ సైకిల్ యాత్ర



గుంటూరు చేరుకున్న ఎస్‌పీఎఫ్ బృందం

గుంటూరు : పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై వుంటుందని స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్(ఎస్‌పీఎఫ్)విజయవాడ జోనల్ కమాండెంట్ డాక్టర్ కె.ఎవన్ రావు చెప్పారు. 27న శ్రీకాకుళంలో ప్రారంభమైన' అవగాహన సైకిల్ ర్యాలీ–2017' సైకిల్ బృందం ఆదివారం మధ్యాహ్నానికి గుంటూరు చేరుకుంది. వారికి ఎస్‌పీఎఫ్ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కేఎవన్‌రావు మాట్లాడుతూ మూడు బృందాలుగా విడతల వారీగా సైకిల్ యాత్రను కొనసాగిస్తారని తెలిపారు. గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి సోమవారం ఓ బృందం సైకిల్ యాత్రను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఆసక్తి వున్న వారు కూడా ర్యాలీలో పాల్గొనే అవకాశం వుందన్నారు. సైకిలింగ్ కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుచుకునేందుకు ఉపయోగపడుతుందని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎస్‌పీఎఫ్ ఆచరణలో చేపడుతోందని స్పష్టం చేశారు.

దొంగనోట్ల పేరుతో మోసం

నూజివీడు : అసలు నోట్లు ఇస్తే మూడు రెట్లు దొంగనోట్లు ఇస్తామని ప్రలోభపెట్టి చివరకు దొంగనోట్లు కూడా ఇవ్వకుండా మోసం చేస్తున్న నలుగురు వ్యక్తులను ముసునూరు ఎస్ఐ కె.శివనారాయణ పట్టుకున్నట్లు డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఖమ్మం జిల్లా వేంసూర్‌కు చెందిన జూపూడి ఏసురత్నం, సత్తుపల్లి పట్టణంలోని మసీదు సెంటర్‌కు చెందిన షేక్ గుంషావలీ, రామిశెట్టి నరేష్, షేక్ నాగుల్‌మీరా లు బృందంగా ఏర్పడి మోసాలు చేస్తున్నారు. వీరు ముందుగా ఒకటికి మూడు రెట్లు ఇస్తామని ప్రలోభపెట్టి కావాలని వచ్చిన వారిని మూడు రకాలుగా మోసం చేస్తున్నారు. డబ్బు కట్టలో కింద, పైన ఒరిజినల్ నోట్లు పెట్టి మధ్యలో తెల్లకాగితాలు మాత్రమే ఉంచి వాటి అంచులకు కూడా రంగు రాసి బాగా జనం రద్దీ ఉన్న ప్రాంతంలోకి రమ్మని చెప్పి కట్టకట్టి ఇచ్చేసి వెళ్లిపోతారు. నోట్లు కావాలని వచ్చిన వారికి ఈ నల్లనోటును నీళ్లలో కడిగి ఇలా ఇంటికి వెళ్లి కడుక్కుంటే ఒరిజినల్ నోట్లేనని తెలిపి నల్లకాగితాలు ఇచ్చిమోసం చేస్తారన్నారు. ఇదే తరహాలో ముసునూరు మండలం చిల్లబోయినపల్లికి చెందిన భీమడోలు ప్రకాశం అనే అతనిని దాదాపు రెండు నెలల నుంచి మాయమాటలు చెబుతూ అతని వద్ద నుంచి రూ.6.33 లక్షలు తీసుకుని మోసం చేశారని చెప్పారు.

రాష్ట్ర సీనియర్ మెన్ హాకీ జట్టు ప్రకటన

గుంటూరు స్పోర్ట్స్: గుంటూరు హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 నుంచి 31వరకు స్థానిక బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో జరిగిన హాకీ క్యాంప్ ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డి జాతీయ సీనియర్ మెన్ హాకీ పోటీలలో పాల్గొనే రాష్ట్ర హాకీ జట్టును ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టు జనవరి 7 నుంచి 21వ తేది వరకు మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగే 8వ సీనియర్ మెన్ జాతీయ హాకీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సీనియర్ మెన్ హాకీ జట్టు:

ఎం.అజయ్ బాబు, కె.శ్రీనివాసరావు(కెప్టెన్), సీహెచ్ వేణుమాధవ్, జి.రమేష్ బాబు, ఎం.అశోక్ రెడ్డి, ఆర్.కమల్, సీహెచ్ అవినాష్, షేక్ బాబ్‌జాన్, కె.శ్రీకాంత్, ఎ.వెంకటశ్రీబాలాజి, ఎస్.రమేష్, కె.రాంబాబు, బి.కుసుమ్ కుమార్, బి.జగదీష్ బాబు, బి.శ్యామ్, పి.పవన్ శాంతకుమార్, పి.తేజ్ కిరణ్, ఎం.నాగేంద్ర, ఎ.కీర్తి, టీ.ఎస్.రాజు(టీమ్ మేనేజర్), రమేష్ బాబు (కోచ్).



జాతీయ స్థాయి హాకీ పోటీలలో పాల్గొనే రాష్ట్ర హాకీ జట్టుతో అసోసియేషన్ నాయకులు

సందేశం ఉండే షార్ట్ ఫిలిమ్‌లకు ఆదరణ

వినుకొండటౌన్: సామాజిక దృక్పథం ఉన్న షార్ట్ ఫిలిమ్‌లకు మంచి ఆదరణ లభిస్తుందని గుంటూరోడు సినిమా దర్శకుడు సత్య అన్నారు. దర్శక, నిర్మాత షేక్ అబ్దుల్ కరీమ్ రూపొందించిన పిచ్చి కాదల్ షార్ట్ ఫిలిం ఫేమ్, పోస్టర్‌ను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా చిత్ర నిర్మాత, దర్శకుడు అబ్దుల్ కరీమ్ మాట్లాడుతూ తమిళ అమ్మాయి, తెలుగు అబ్బాయి మధ్య జరిగే ఒక విభిన్నమైన ప్రేమ కథను షార్ట్ ఫిలిమ్‌గా నిర్మించనున్నట్లు తెలిపారు. షార్ట్ ఫిలిమ్ ద్వారా మంచి సందేశాన్ని సమాజానికి ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం దర్శకుడు సత్యను సత్కరించారు. కార్యక్రమంలో చిత్ర నటులు కోటి, జానీ, హమీద్, శ్రీ చౌదరి దాస్ పాల్గొన్నారు.



షార్ట్ ఫిలిమ్ ఫేమ్‌ను ల్యాప్‌టాప్‌లో ఆవిష్కరిస్తున్న సినీ దర్శకుడు సత్య

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో ప్రయాణికుడి మృతి



రాజుపాలెం(సత్తెనపల్లి): ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి గుండె నొప్పితో బస్సులోనే మృతి చెందాడు. ఆదివారం క్రోసూరు మండలం పీసపాడుకు చెందిన ఎస్‌కే బుడే సాహెబ్ (63) పిడుగురాళ్లలో ఆర్టీసీ పాసింజర్ బస్సులో సత్తెనపల్లికి టిక్కెట్ తీసుకొని ప్రయాణిస్తున్నాడు. మార్గంలో గుండె నొప్పి రావడంతో కూర్చున్న సీటులోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కండక్టర్ రాజుపాలెం బస్టాండ్‌లో బస్సును ఆపి మృతుని జేబులోని ఆధార్ కార్డు ఆధారంగా పీసపాడులోని బంధువులకు తెలిపారు. బంధువులు వచ్చి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హరిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను.
అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు -పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు -పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు -పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి -అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు -పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటే ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు - వికృతి పదాలు

1. రాజ్ఞి - రాణి	2. ఆజ్ఞ - ఆన
3. ఛాయ - చాయ	4. రత్నము - రతనము
5. భక్తి - బత్తి	6. గౌరవము - గారవము
7. బ్రహ్మ - బమ్మ / బొమ్మ	8. పుణ్యము - పున్నెము
9. జ్యోతి - జోతి	10. రాశి - రాసి
11. గృహము - గీము	12. దోషము - దోసము
13. అంబ- అమ్మ	14. భాగ్యము - బాగెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

10th Class Special
తెలుగు

'అనుచున్ జీవులు మీలు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోనస్లేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1. మ | స | జ | స | త | త | గ
UUU | IIU | IUI | IIU | UUI | UUI | U
ఆయేమీ యొకరా జీవాన ముకుబు ణ్యావాస ముసిద్దెచ్చి నా
పద్యం: శార్దూలం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2. స | భ | ర | న | మ | య | వ
IIU | UII | UIU | III | UUU | IUU | IU
అనల జ్యోతుల నీపతి వ్రతలం బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము - సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము - గుణ సంధి
3. స్నిగ్ధాంబుద = స్నిగ్ధ + అంబుద - సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం - గుణసంధి
5. గుణాద్ధత్యం = గుణ + ఔద్ధత్యం - వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి - వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి - ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల - త్రిక సంధి
9. భక్తులు = భక్త + ఆలు - రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు - రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు - రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల - లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు - లులనల సంధి
14. సమయాన = సమయము + న - లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం - అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం -అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు - అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము - అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి - అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు - అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా - ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి - ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ - ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు - ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ - ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట - ప్రాతాది సంధి
పూ + తోట - సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ - ప్రాతాది సంధి
మీ + కడ - సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు - ప్రాతాది సంధి
కెం + తామరలు - సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు - ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు - యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వెంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వెంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హరికకు పాడటమంటే ఆసక్తి. హరికకు వినడమంటే విరక్తి.
జ. హరికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా–బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యాశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ–విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

సేంద్రియ వ్యవసాయంతో మేలు



పిట్టలవానిపాలెం: సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని ఏవో వి. లోకేశ్వరి తెలిపారు. గుంటూరులో జరగనున్న సేంద్రియ వ్యవసాయంపై అవగాహనా సదస్సుకు మండలం నుంచి రైతులను ఆదివారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ బీవీ సులోచన, ఇన్‌చార్జి ఎంపీడీవో యు. గణేష్ బాబులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఐనంపూడి శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ వి సుజాత, ఎంపీ ఈఓలు ప్రశాంతి, సురేష్‌గోపి, రాజ్ కుమార్, సీఆర్పీలు కెథోరా థెరిస్సా, వరదానం తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సీఎం



పేరలి రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ఎమ్మెల్యే కోన రఘుపతి

పేరలి(కర్లపాలెం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి విమర్శించారు. పేరలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలో పలు పింఛన్లు తీసుకుంటున్న 450 మంది లబ్ధిదారులకు కోన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, బాపట్ల టౌన్ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాష్‌రావు, రూరల్ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, యూత్ మండల కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, ఎస్సీ సెల్ నాయకులు మార్పు బెనర్జి, తాతపూడి మనోహర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

బాపట్ల: మున్సిపల్ హైస్కూలులో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. ఆదివారం ఉదయం వైద్యశిబిరాన్ని చైర్‌పర్సన్ తోట మల్లీశ్వరీ ప్రారంభించారు. 2800మందికి కంటి శుక్లాల ఆపరేషన్‌ను చేయించామని గుర్తు చేశారు. ఈ వైద్యశిబిరంలో విద్యార్థులతో పాటు, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల పరిధిలోని 480మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లేళ్ళ రాంబాబు, డాక్టరు శ్యామ్, క్యాంప్ అడ్మిన్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తుమ్మల వెంకట కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు బత్తుల ఆదిశేషారెడ్డి పాల్గొన్నారు.





ముస్లింలపై దాడులు అరికట్టాలి



ముస్లింలపై దాడులను నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన ది.అంజుమన్-ఏ-ఇస్లామియన్ కమిటీ బాపట్ల పాలకవర్గం

బాపట్ల: ముస్లింలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ది.అంజుమన్.ఏ.ఇస్లామియా కమిటీ బాపట్ల అధ్యక్షుడు షేక్.జిలానీ డిమాండ్ చేశారు. బాపట్లలోని ముస్లింల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ ప్రదర్శన చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్.జిలానీ మాట్లాడుతూ రాజమండ్రి లాలాచెరువులోని మసీదులో 28వ తేదీన అర్ధరాత్రి మౌజన్‌గా పని చేస్తున్న మహమ్మద్ ఫరూక్‌ను దారుణంగా హత్య చేయటంతోపాటు ముస్లీంల పవిత్ర గ్రంథాన్ని తగలబెట్టడం దారుణమన్నారు. ముస్లింల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ టి.వల్లయ్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి, కార్యదర్శి షేక్.సలీం, మున్సిపల్ ప్రతిపక్షనేత షేక్.సయ్యద్ పీర్, ఫరీద్‌మస్తాన్, రఫీ, రషీద్, కరిముల్లా ఉన్నారు.








ఫొటోగ్రాఫర్స్ కౌన్సిల్ సభ్యులకు అభినందన



బాపట్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కౌన్సిల్ సభ్యులుగా బాపట్లకు చెందిన కాకాని ప్రసాద్,బెజ్జం భీమయ్యను ఎన్నుకున్నారు. ఈ మేరకు 28వతేదీన చిలకలూరిపేటలోఅసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలో వారిని ఎన్నుకున్నారు. బాపట్ల అసోసియేషన్ నుంచి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్‌వీ .అప్పారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, మురళీలు పాల్గొన్నారు.



అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



లెక్కించండి జవాబు: 28

న్యూఇయర్ జోష్


పూల బొకేలు కొంటూ..


తెనాలిలో స్టెప్పులే స్టెప్పులూ..


వందనాభినందనలు..




కిర్రాక్... క్యాట్‌వాక్


గుంటూరులో ఆటాపాటా..!



నూతన సంవత్సర ఆరంభ వేడుకలతో ఆదివారం రాత్రి జిల్లా మురిసింది. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత చిందేసింది. జిల్లా ప్రజలు డిసెంబర్ 31 సాయంత్రాన్ని స్నేహితులు, కుటుంబ సభ్యుల నడుమ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని హోటళ్లు, షాపింగ్‌మాల్స్, క్లబ్‌లు, రిసార్టులు, రెస్టారెంట్లు, ఓపెన్ ఆడిటోరియాల్లో పలు సంస్థలు సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. సినీ స్టార్లు, ప్రముఖ యాంకర్లు, డ్యాన్సర్లు, సింగర్లు చేసిన సందడితో ఉత్సాహం ఉరకలు వేసింది. అర్ధరాత్రి నూతన సంవత్సరం ప్రవేశించాక గాలిలో టపాసులు పేలాయి. కాంతిరేఖలు విచ్చుకున్నాయి.

– పాతగుంటూరు

మరుగుదొడ్ల నిర్మాణంలో
అవినీతి 'కంపు'

- ఈపూరు మండలంలో వెలుగు చూసిన అక్రమం
- ఒక మరుగుదొడ్డి నిర్మించి పది సార్లు బిల్లులు మార్చిన వైనం
- ఒక్కో ఇంట్లో ఏడు మరుగుదొడ్లు నిర్మించినట్లు రికార్డులు
- అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్‌తో కుమ్మక్కైన అధికారులు
- ఒక్క ఊడిజర్ల గ్రామంలోనే రూ.30 లక్షల మేర అవినీతి

సాక్షి, గుంటూరు:

మండలంలోని ఊడిజర్లలో సుమారు 450 కుటుంబాలు జీవిస్తున్నాయి. అయతే.. గ్రామంలో 480 మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉండటం గమనార్హం. నిర్మాణ బాధ్యతను అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్ చేజిక్కించుకుని అధికారులతో కుమ్మక్కయ్యాడు. గతంలో నిర్మించిన మరుగుదొడ్లకు బిల్లులు మార్చుకోవడం ఒక ఎత్తయితే, అసంపూర్ణంగా ఉన్న మరుగుదొడ్లకూ బిల్లులు చేయడం విశేషం. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర కూడా ఉండటం గర్హనీయం. ఇలా గ్రామంలో రూ.30 లక్షల వరకూ అక్రమం జరిగినట్లు తేలింది. మండల కేంద్రంతో పాటు కొండ్రముట్ల, వనికుంట, కొండాయపాలెం గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒకేఇంటిలో ఏడు నిర్మాణాలకు బిల్లులు..

గ్రామస్తుడు యాతకుంట పుల్లారెడ్డి పేరుపై ఒక మరుగుదొడ్డి నిర్మించగా ఆయన భార్య అరుణ పేరుపై కూడా మరుగుదొడ్డి నిర్మించుకున్నట్లు రికార్డుల్లో నమోదు కావడం గమనార్హం. యాతకుంట వెంకటేశ్వరరెడ్డి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించనప్పటికీ రెండు పేర్లతో బిల్లులు మార్చారని తెలుస్తోంది. గ్రామానికి చెందిన శాగంరెడ్డి సైదమ్మ, వెంకాయమ్మ, రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డితో పాటు అదేఇంట్లో మరోఇద్దరి పేర్లతో ఐదు మరుగుదొడ్లు నిర్మించినట్లుగా చూపి బిల్లులు పొందినట్లు రికార్డుల్లో నమోదైంది. గ్రామానికి చెందిన పాలూరి శ్రీనివాసరెడ్డి, రమణమ్మ, పాలమ్మ పేరుతో ఒకే ఇంటికి మూడు బిల్లులు చేసుకున్నట్లు ఆధారాలు ఉన్నాయి. యర్రంశెట్టి శేషమ్మ, పుల్లయ్య, వెంకటరామయ్య, తిరుమలయ్యతో పాటు మరో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారైనప్పటికీ ఒక్క మరుగుదొడ్డి నిర్మించి ఏడు మరుగుదొడ్లకు బిల్లులు పొందినట్లు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే పంచాయతీ పరిధిలో సుమారు 200 మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు మార్చుకున్నట్లు తేలింది.


వరలు వేసి వదిలేసిన ఈ నిర్మాణానికి మరో బిల్లు..

లబ్ధిదారులకు తెలియకుండా బిల్లులు..

కాంట్రాక్టర్ అధికారులతో కుమ్మకై లబ్ధిదారులకు కూడా తెలియకుండా వారి పేరుతో బిల్లులు తయారు చేసుకుని నేరుగా కాంట్రాక్టరు ఖాతాకే నగదు జమ చేయించుకున్నట్లు తెలిసింది. జిల్లా ఉన్నతాధికారులు దీనిపై పూర్తి విచారణ చేపడితే భారీ స్థాయిలో అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో
ముగ్గురి మృతి

- ఏడుగురికి తీవ్ర గాయాలు
- అడిగొప్పల వద్ద ఘటన


మహిళ మృతదేహం


మస్తాన్‌వలి మృతదేహం


మంగమ్మ మృతదేహం

దుర్గి: జీపు, వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతిచెందగా ఏడుగురు గాయాలపాలైన ఘటన ఆదివారం ఉదయం మండలంలోని అడిగొప్పల ఎర్రవాగు బ్రిడ్జిపై జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. తొమ్మిది మంది ప్రయాణికులతో కారంపూడి నుంచి మాచర్లకు బయల్దేరిన జీపు, మార్గమధ్యంలోని అడిగొప్పల వద్ద మాచర్ల వైపు నుంచి కారంపూడి వైపు వస్తున్న పౌల్ట్రీ వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో జీపు డ్రైవర్ షేక్ మస్తాన్ వలి (38), పిట్టా మంగమ్మ (70)తో పాటు మరో మహిళ అక్కడికక్కడే మృతిచెందారు. మాచవరం మండలం వేమవరానికి చెందిన పొదిలిసైదమ్మ, గురు లక్ష్మీ, మంగమ్మ, మాచర్లకు చెందిన కంకణాల పద్మ, మల్లేశ్వరి, అడిగొప్పలకు చెందిన ఆవుల పున్నయ్య, వ్యాన్ డ్రైవర్ అజయ్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఇతర ప్రయాణికుల ద్వారా సమాచారం అందుకున్న దుర్గి ఎస్సై సుబ్బానాయుడు, సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రులను 108లో మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఘటన స్థలాన్ని డీఎస్పీ ప్రసాద్, మాచర్ల సీఐ దిలిప్‌కుమార్, కారంపూడి ఎస్సై మురళీ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను మాచర్ల పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల తరలించారు. వీరిలో ఒక మహిళకు సంబంధించిన ఎలాంటి వివరాలు వెల్లడికాలేదని చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు డీఎస్పీ ప్రసాద్ తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018

క్రీడా స్ఫూర్తితో ఎదగాలి

ఆర్‌జేడీ శ్రీనివాసులురెడ్డి

పిడుగురాళ్ల:

క్రీడా స్ఫూర్తితో కస్తూర్బా పాఠశాలల విద్యార్థినులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యాశాఖ ఆర్‌జేడీ శ్రీనివాసులురెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాలల క్రీడల పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడ గెలుపొందిన వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించేలా తయారు చేస్తామన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను, షీల్డులను అందించారు.



విజేతలకు షీల్డులను అందజేస్తున్న ఆర్‌జేడీ శ్రీనివాసులురెడ్డి

విజేతలు వీరే...

వంద మీటర్ల పరుగు పందెంలో రొంపిచర్ల కేజీబీవీ విద్యార్థిని ఎస్. జ్యోతి మొదటి స్థానం, నూజెండ్ల కేజీబీవీ విద్యార్థిని పి. వెంకట రమణ రెండవ స్థానంలో నిలిచారు. 200 మీటర్ల పరుగు పందెంలో నూజెండ్ల కేజీబీవీ విద్యార్థిని వై. మల్లీశ్వరి, కారంపూడి కేజీబీవీ విద్యార్థిని వై. మల్లీశ్వరి మొదటి స్థానంలో, కారంపూడి కేజీబీవీ విద్యార్థిని బి.శిరీష ద్వితీయ స్థానం సాధించారు. లాంగ్ జంప్ విభాగంలో మాచవరం విద్యార్థిని జి. శ్రీలత మొదటి స్థానం, దాచేపల్లి విద్యార్థిని కె. పావని ద్వితీయ స్థానం సాధించారు. షాట్‌పుట్‌లో మాచవరం కేజీబీవీ విద్యార్థిని బి.రమ్యకృష్ణ మొదటి, రెండో స్థానంలో బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని ఎం. దీప్తి నిలిచారు. డిస్క్ త్రోలో మాచర్ల కేజీబీవీ విద్యార్థిని ఆర్. అంజలి ప్రథమ స్థానంలో, బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని ఎన్. గోపిక తులసి ద్వితీయ స్థానంలో నిలిచారు. జావెలిన్ విభాగంలో దాచేపల్లి కేజీబీవీ విద్యార్థిని ఎస్. సౌజన్య ప్రథమ స్థానంలో, బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని ఎ. కవితాబాయి ద్వితీయ స్థానంలో నిలిచారు. రోప్ స్కిప్పింగ్ విభాగంలో ఎస్. నరసమ్మ ప్రథమ స్థానం, రెండో స్థానంలో ఎస్‌కే రజియాబేగం ద్వితీయ స్థానంలో నిలిచారు. 1500 మీటర్ల విభాగంలో బి. శిరీష మొదటి స్థానం, కె. నాగ మల్లీశ్వరి ద్వితీయ స్థానంలో నిలిచారు.

Main Sponsor

Supported by

Powered by

SAKSHI MEDIA GROUP

సాక్షి

సాక్షి SAKSHI TV

www.sakshi.com

విజయ్ డిజిటల్

విజేత Fresh Healthy Living

Options the new face of smart phones

సమర్పిస్తున్నాం

ఈ పేజీలో నిర్దేశించిన షాపులలో కొనుగోలు చేయండి.

లక్కీడ్రా కూపన్ పొందండి.. లక్షాధికారి కండి...

మరియు మరెన్నో కన్సులేషన్ బహుమతులు పొందండి

1వ సాక్షి పండుగ సంబరాలు

డిసెంబర్ 24-2017 నుండి జనవరి 07-2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి వస్తోంది.

సాక్షి పండుగ సంబరాలు గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్, వైజాగ్ మరియు విజయవాడ నగరాలలో ఘన విజయం సాధిస్తూ... ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం గుంటూరులో అతి పెద్ద షాపింగ్ ఫెస్టివల్‌ని **విజయ్ డిజిటల్** వారి సౌజన్యంతో **సాక్షి** మీ కోసం తెస్తుంది. ఈ పండుగ సంబరాలలో మీరు పాలుపంచుకుని మీ కస్టమర్లకు పండుగ ఆనందాన్ని కలుగ జేయండి.

పండుగ సంబరాల కాలంలో ఈ క్రింద సూచించిన షాపులలో షాపింగ్ చేసి ప్రతిరోజూ వారు అందించే లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులతో పాటు 15 రోజులు రోజూకో **లక్ష నగదు బహుమతి** కూడా గెలుచుకునే అద్వితీయ అవకాశాన్ని పొందండి.

Co-Sponsors

సరిపూడి SUZUKI గుంటూరు

హోల్‌సేల్ & రిటైల్ ఫ్యాబ్రిక్ స్టోర్ మూర్తి ఫ్యాషన్స్® లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.

CORPORATE VENTURES THE NEW ERA IN DEVELOPMENT A UNIT OF CORPORATE ASSOCIATES
Perumalla Capital City
Door No. 6-10-2/1, 10/3, Arundelpet, Guntur - 2
0863-6552444, 8101010168, 8101010169
www.corporateassociates.in

ISO 9001 : 2015 ఠాగూర్ మోడరన్ రా రైస్ మిల్ అమరావతి రోడ్, గుంటూరు ©223 6299, 235 4092, 929 999 3492

GIFT Sponsors

XXX సంపూర్ణవంతమైన సోప్

Smart Life Fitness Equipment & Cycles

CELKON Mobiles

TWILLS

Sree Balaji GHEE SWEETS గుంటూరు

WHITE HOUSE FASHION FOR MEN

Radio Partner RED FM 93.5

సాక్షి పండుగ సంబరాలు

7వ రోజు డ్రా విజేతలు

వేదిక : విజేత సూపర్ మార్కెట్, బృందావన్‌గార్డెన్స్, గుంటూరు

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	047623	కె.ప్రవీణ్‌కుమార్	విజయ్ డిజిటల్
మొదటి కన్సులేషన్	027528	యం. రామిరెడ్డి	విజేత సూపర్ మార్కెట్
రెండవ కన్సులేషన్	027222	బి.పాపారావు	విజేత సూపర్ మార్కెట్
మూడవ కన్సులేషన్	027769	బి. సంధ్య	విజేత సూపర్ మార్కెట్
నాల్గొవ కన్సులేషన్	026716	పి. ఝాన్సీ	విజేత సూపర్ మార్కెట్
ఐదవ కన్సులేషన్	047637	యస్. పాల్ ప్రసాద్	విజయ్ డిజిటల్

సాక్షి పండుగ సంబరాలు

8వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు

వేదిక : **విజయ్ డిజిటల్** ఇన్నర్‌రింగ్‌రోడ్, గుంటూరు

గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.



ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

కొండంత ఓదార్పు


పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే


అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన


చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



నవ సంకల్పం




నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.


సంఘ మిత్రల సమస్యలు వింటూ..


అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

కొండంత ఆసరా..


అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం


జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం


చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆరోగ్యంపై ఆరా


కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా


రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ


కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర




అన్నయ్యతో చెల్లెమ్మలు


నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన


మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె